క్లుప్తంగా

రాజకీయ నాయకుల స్టిక్కర్లు, వాల్‌పోస్టర్ల తొలగింపు

సీతానగరం: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఇంటి గోడలు, తలుపులపై ఉన్న రాజకీయ నాయకుల స్టిక్కర్లు, వాల్‌పోస్టర్లను ప్రజలు స్వచ్ఛందంగా తొలగించాలని ఎలక్టోరల్ అధికారి చిన్నారావు కోరారు. సీతానగరం నుంచి పెదంకలాం వరకు స్తంభాలు, గోడలపై ఉన్న రాజకీయ నాయకుల స్టిక్కర్లు, బొమ్మలను పోలీసుల సహకారంతో సోమవారం తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బహిరంగ ప్రదేశాల్లో రాజకీయపార్టీల నాయకులు ఫొటోలు ఉండ కూడదని సూచించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల వీఆర్వోలు, బీఎల్‌ఓలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రచారానికి అనుమతులు తప్పనిసరి



• ఎస్సై ఎం. రాజేష్

సీతానగరం: ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని, అలాగే బహిరంగ సభలు, ప్రచారానికి అధికారుల అనుమతి తప్పనిసరిగా ఉండాలని ఎస్సై ఎం. రాజేష్ అన్నారు. సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, మే నెలలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ప్రచారం చేసేందుకు తీసుకోవాల్సిన అనుమతులపై వివరించారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనుమతి తీసుకున్న తర్వాతే గ్రామాల్లో ప్రచారం నిర్వహించాలని సూచించారు. చిన్న చిన్న కుటుంబ సమస్యలను గ్రామస్థాయిలోనే పెద్దల సమక్షంలో పరిష్కరించుకోవాలన్నారు.

ఘనంగా బంగారమ్మతల్లి తొలేళ్ల పండగ



అమ్మవారి గద్దె వద్ద ఘటాలు

మక్కువ: మండలంలోని కొండ బుచ్చంపేట గ్రామంలో బంగారమ్మతల్లి తొలేళ్ల పండగను భక్తులు ఘనంగా జరిపారు. సోమవారం సాయంత్రం అమ్మవారి ఘటాలకు అలంకరణ నిర్వహించి, గ్రామంలో తిరువీధి నిర్వహించారు. భక్తులు అమ్మవారి ఘటాలకు పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఘటాలు బంగారమ్మతల్లి గద్దె వద్దకు చేరుకున్నాయి. మంగళవారం ప్రధాన పండగ, బుధవారం అనుపోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో ఆరాధనా మహోత్సవాలు



షిర్డీసాయి ధ్యాన మందిరంలో పూజల్లో పాల్గొన్న భక్తులు

వీరఘట్టం: మండలంలోని వండవ షిర్డీసాయి ధ్యాన మందిరంలో 106వ ఆరాధనా మహోత్సవాలను సోమవారం భక్తి శ్రద్ధలతో చేపట్టారు. ఆలయ ధర్మకర్త మజ్జి సింహాచలం ఆధ్వర్యంలో 108 మంది దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. వేద పండితుల వేదమంత్రాల నడుమ హోమ గుండం వద్ద పూజలు చేశారు. సాయి నామస్మరణతో ఈ ప్రాంతంలో ఆధ్యాత్మికత చోటు చేసుకుంది.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



లోహరిజోలలో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కళావతి

భామిని: బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి సోమవారం పరామర్శించారు. లోహరిజోల, బిల్లుమడ, బురుజోల, నల్లరాయిగూడలలో వివిధ కారణాలతో మృతి చెందిన వారి బాధిత కుటుంబాలను ఆమె పరామర్శించి ఓదార్చారు. ఆమె వెంట వైస్ ఎంపీపీ బి.ధర్మారావు, జేసీఎస్ కోఆర్డినేటర్ కె.చంద్రశేఖర్, ఎంపీటీసీ బూస బాలకృష్ణ, సర్పంచ్‌లు సిగడాన రాధాకృష్ణ, మడపాన కేశవ, బిడ్డిక గొయింతి తదితరులు ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో ధ్వజ శిఖర ప్రతిష్ఠ



ఘటాలతో పవిత్ర జలాలు ఊరేగిస్తున్న గ్రామస్తులు

భామిని: మండలంలోని బాలేరులో గ్రామ దేవత మందిరానికి సోమవారం ధ్వజ శిఖర ప్రతిష్ఠాపన ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు సామూహిక ఘటాలతో పవిత్ర జలాలన మేళతాళాలతో ఊరేగింపుగా తీసుకువెళ్లి సమర్పించారు. వేదమంత్రాల మధ్య శిఖర ప్రతిష్ఠ చేశారు. మహిళలు కోలాటం ఆడారు.

అంపావల్లిలో.. ఉరకలెత్తుతున్న అభివృద్ధి

• సచివాలయం పరిధిలో రూ.1.63 కోట్లతో అభివృద్ధి పనులు
• సంక్షేమ పథకాలతో ప్రజలకు అందిన లబ్ధి రూ.24.69 కోట్లు



నిర్మాణంలో ఉన్న సచివాలయం



నాడు-నేడు పనులతో నిర్మించిన పాఠశాల



రైతుభరోసా కేంద్రం

బలిజిపేట: అంపావల్లి సచివాలయం పరిధిలో అభివృద్ధి, సంక్షేమం ఉరకలేస్తోంది. రూ.1.63 కోట్లతో అభివృద్ధి పనులు జరగగా, ప్రజలకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ. 24.69 కోట్ల లబ్ధి చేకూరింది. అభివృద్ధి పనులలో భాగంగా సీసీ రోడ్లు, వీధి కాలువలు, కల్వర్టులు, జల్ జీవన్ మిషన్ ద్వారా ఇంటింటి కుళాయిలు, జగనన్న ఇళ్ల నిర్మాణాలు, పాఠశాలల అభివృద్ధి పనులు నిర్వహించారు. రూ.28.60 లక్షలతో సచివాలయం భవనం.. రూ. 23.94 లక్షలతో రైతుభరోసా కేంద్ర భవనం, నాడు – నేడులో భాగంగా యూపీ పాఠశాలలో రూ. 47.83 లక్షలతో అభివృద్ధి పనులు.. రూ. 22 లక్షలతో సీసీ రోడ్లు, కాలువలు.. ఇంటింటి కుళాయిలకు రూ. 64 లక్షలు.. వంతరాం ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.25 లక్షలు.. గడప గడపకు మన ప్రభుత్వం నిధులు రూ.20 లక్షలతో ఇతరత్రా అభివృద్ధి పనులు చేపట్టారు. గ్రామంలో మునుపెన్నడూ లేని అభివృద్ధి జరగడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నాన్ డీబీటీ పథకం కింద లబ్ధి..

నాన్ డీబీటీ పథకం కింద ఎంతో మందికి లక్షలాది రూపాయల లబ్ధి చేకూరింది. 110 మందికి ఇళ్ల స్థలాల రూపంలో రూ.2,70,60,000.. 190 మందికి విద్యాకానుక కిట్ల కింద రూ. 13,49,380.. 28 మందికి ట్యాబ్‌ల రూపంలో రూ.3,70,216.. జగనన్న గోరుముద్ద 175 మందికి రూ.17,33,725, సంపూర్ణ పోషణ కింద 125 మందికి రూ.23,41,250.. ఇంటింటికీ రేషన్ 817మందికి రూ.1,78,46,548 చొప్పున ప్రభుత్వం కేటాయించింది.

ప్రజలకు ఎంతో మేలు..



వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఎంతో మేలు జరిగింది. సంక్షేమం అందించడం, అభివృద్ధి పనులు చేయడం ఎంతో సంతోషం. పార్టీలకు అతీతంగా సంక్షేమాన్ని అందించడం ఎంతో గొప్ప విషయం.

– ఎస్.వెంకటరత్నం, సర్పంచ్, అంపావల్లి, బలిజిపేట మండలం

నిరుపేదలకు అండ..



వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నిరుపేదలకు అండగా ఉండే ప్రభుత్వం. కష్టం తెలియకుండా అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే ప్రభుత్వం ఇది. కరోనా సమయంలో ప్రభుత్వం ఆదుకోకపోతే ప్రజలు నడిరోడ్డున పడేవారు.

– పి.భారతి, ఎంపీటీసీ సభ్యురాలు, అంపావల్లి, బలిజిపేట మండలం

పథకాల రూపంలో లబ్ధిదారులకు ప్రత్యక్షంగా చేకూరిన లబ్ధి (డీబీటీ)..

పథకం	లబ్ధిదారులు	అందిన మొత్తం
అమ్మఒడి	330	రూ. 1.49 కోట్లు
జగనన్న విద్యాదీవెన	303	రూ. 76.11 లక్షలు
జగనన్న వసతిదీవెన	221	రూ. 35.93 లక్షలు
రైతుభరోసా	719	రూ. 3.11 కోట్లు
పంటల బీమా	18	రూ. 5.06 లక్షలు
సున్నా వడ్డీ	100	రూ. 2.28 లక్షలు (పంట రుణాలపై)
వైఎస్సార్ పెన్షన్ కానుక	773	రూ. 7.55 కోట్లు
వైఎస్సార్ చేయూత	352	రూ. 1.50 కోట్లు
వైఎస్సార్ ఆసరా	773	రూ. 1.87 కోట్లు
డ్వాక్రా సున్నా వడ్డీ	910	రూ. 12.03 లక్షలు
ఈబీసీ నేస్తం	5	రూ. 1.50 లక్షలు
వైఎస్సార్ కల్యాణమస్తు, షాదీ తోఫా	2	రూ.1 లక్ష
ఆరోగ్య శ్రీ	205	రూ. 55.67 లక్షలు
వైఎస్సార్ ఆరోగ్య ఆసరా	113	రూ. 7.34 లక్షలు
జగనన్న ఇళ్లు	110	రూ. 1.52కోట్లు
వాహనమిత్ర	14	రూ. 3.90 లక్షలు
వైఎస్సార్ బీమా	9	రూ. 12.85 లక్షలు
నేతన్న నేస్తం	2	రూ. 2.16లక్షలు
జగనన్న చేదోడు	45	రూ.7.50 లక్షలు
ప్రత్యేక కోవిడ్ సహాయం	1,015	రూ.10.15 లక్షలు
జగనన్న తోడు	60	రూ.28.69 లక్షలు
ఇన్‌పుట్ సబ్సిడీ రైతులు	50	రూ. 1.88లక్షలు



జగనన్న కాలనీలో నిర్మాణాలు



బీటీ రోడ్డు



జల్‌జీవన్ మిషన్‌లో భాగంగా వేసిన ఇంటింటి కుళాయిలు

జగనన్న విజయానికి సహకరించండి



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు

సీతానగరం: రాజకీయాలకతీతంగా పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి విజయానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎమ్మెల్యే అలజంగి జోగారావు కోరారు. మండలంలోని కాశీపేటలో సోమవారం ఉదయం ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హతే కొలమానంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగనన్నకే దక్కుతుందని చెప్పారు. రెండోసారి జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయితే సంక్షేమం, అభివృద్ధి కొనసాగుతాయన్నారు. ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే, ఎంపీలను గెలిపించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు ధనుంజయ్ మాట్లాడుతూ, పార్వతీపురం నియోజకవర్గంలో వందల కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు సంక్షేమ పథకాలు అందించామన్నారు. ఎమ్మెల్యేగా అలజంగి జోగారావును గెలిపించి, జగనన్నకు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ టి. ధనంజయమ్మ, పీఏసీఎస్ చైర్మన్ బి. ధనంజయరావు, స్థానిక నాయకులు శ్రీనివాసరావు, ఎం. ప్రభాకరనాయుడు, వెంకటేష్ పాల్గొన్నారు.

రాజన్నదొరకు జన నీరాజనం



రాయిగుడ్డివలస ప్రచారంలో ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర వెంట పార్టీ శ్రేణులు ,ప్రజలు

పాచిపెంట: మండలంలోని రాయిగుడ్డివలస పంచాయతీ ప్రజలు ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొరకు ఘన స్వాగతం పలికారు. ఆ పంచాయతీకి సోమవారం ఎన్నికల ప్రచారానికి వెళ్లిన ఆయనకు జనం బ్రహ్మరథం పట్టారు. రాజన్నదొర హయాంలో జరిగిన మేలును మరచిపోలేమని మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించారు. రాజన్నదొరకు ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో రోడ్లు, తాగునీరు తదితర మౌలిక సదుపాయాలు సమకూరాయని, సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ అందాయని ప్రజలు తెలిపారు. ప్రచారంలో ఆయన వెంట అడుగులో అడుగు వేస్తూ జై జగన్.. జై రాజన్నదొర అంటూ నినదించారు. గ్రామంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా రాజన్నదొర ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న పాలనలో జరిగిన మేలును వివరించారు. మంచి చేసిన వారికి మళ్లీ గెలిపించాలని కోరారు. టీడీపీ కూటమి నాయకులు మళ్లీ ప్రజలను మోసం చేసేందుకు వస్తున్నారని మోసపోవద్దని సూచించారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి పాలన చేస్తున్నారన్నారు. పార్టీలకతీతంగా అర్హతే ప్రామాణికంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ప్రజలంతా జరిగిన మంచిని గుర్తించి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ప్రజా క్షేత్రంలో చంద్రబాబు కూటమికి ఓటమి తప్పదన్నారు. జగన్‌మోహన్‌రెడ్డిని ఒంటరిగా ఎదుర్కోలేకే ప్రతిపక్షాలు కూటమి కట్టాయని దుయ్యబట్టారు. కూటమికి ప్రజలే తగిన గుణపాఠం చెప్పాలన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేసిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ప్రచారంలో ఎంపీపీ బద్నాన ప్రమీల, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు గొట్టాపు ముత్యాలునాయుడు, ఉపాధ్యక్షుడు పాచిపెంట వీరంనాయుడు, స్థానిక సర్పంచ్ చింత సీతయ్య, మాజీ జెడ్పీటీసీ సలాది అప్పలనాయుడు, జేసీఎస్ కన్వీనర్ టి.గౌరీశ్వరరావు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సందడిగా హోలీ



మక్కువ: సంబరాలు జరుపుకుంటున్న ఆర్పీఎఫ్ సిబ్బంది



సాలూరు రూరల్: రంగులు చల్లుకుంటున్న పిల్లలు

మక్కువ: మండలంలోని పలు ప్రాంతాల్లో హోలీ వేడుకలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. యువత కేరింతలు కోలాహలంతో రంగులు పూసుకుంటూ హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. స్థానిక సీఆర్పీఎఫ్ 198 ఎఫ్ బెటాలియన్‌లో సార్వత్రిక ఎన్నికల విధులకు వచ్చిన ఆర్పీఎఫ్ సిబ్బంది సంబరాలను వేడుకగా నిర్వహించారు. మిఠాయిలు పంచుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు.

సంబరంగా హోలీ

సాలూరు రూరల్: హోలీ పండగను చిన్న పెద్ద అంతా సందడిగా సోమవారం జరుపుకున్నారు. ఏటా ఫల్గుణ పూర్ణిమ నాడు వచ్చే హోలీ సందర్భంగా అంతా రంగులు చల్లుకొని సందడి చేశారు. పరస్పరం హోలీ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

ఏబీ రోడ్డు వెంబడి శిలువ పాదయాత్ర

భామిని: మండలంలోని బత్తిలి నుండి ఇసుక గూడ ప్రేమగిరి వరకు సోమవారం క్రైస్తవ దీక్షాపరులు, విశ్వాసకులు శిలువ పాదయాత్ర చేశారు. ప్రభువును స్తుతిస్తూ ప్రార్థనలు చేస్తూ ఏబీ రోడ్డు వెంబడి సుమారు ఇరవై కిలోమీటర్ల మేర శిలువ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు వెంబడి క్రైస్తవ గీతాలతో అలరించారు. ప్రతీ గ్రామ కూడలి వద్ద ప్రభువు వ్యాఖ్యలను వినిపించారు. బత్తిలి సర్పంచ్ టింగ శాంతికుమారి, చర్చ్ ఫాదర్లు తామస్ రెడ్డి, మరియ దాస్, కనోసా సిస్టర్ల పర్యవేక్షణలో పాదయాత్ర నిర్వహించారు. ఇసుకగూడ ప్రేమగిరిపై వెలసిన మేరి మాతాను దర్శించుకొని పూజలు చేశారు. బత్తిలి, నేరడి-బి, భామిని, లివిరికి చెందిన దీక్షాపరులు పాల్గొన్నారు.

కళాకారుడికి ఘన సన్మానం



తవిటాచారిని సన్మానిస్తున్న ప్రముఖ కార్డియాలజిస్టు సూర్యప్రకాష్

గరుగుబిల్లి: ఎన్నో పాత్రలను పోషించి పలువురు మన్ననలు పొందిన సీనియర్ కళాకారుడు చింతాడ తవిటాచారిని హైదరాబాద్ కేర్ ఆస్పత్రి కార్డియాలజిస్టు గుల్ల సూర్యప్రకాష్ సోమవారం రావుపల్లి గ్రామంలో దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌరాణికంలో, సాంఘిక నాటకాల్లో ఎన్నో పాత్రలను పోషించి ఈ ప్రాంతంలో మంచి కళాకారునిగా గుర్తింపు తెచ్చుకున్న తవిటాచారిని సన్మానించడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా సీనియర్ వైద్యులు సూర్యప్రకాష్‌చే సన్మానించబడడం తన జీవితంలో మరిచిపోలేనిదని సన్మాన గ్రహీత తవిటాచారి అన్నారు. కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డి.రామ్మోహనరావు, మాజీ ఎంపీపీ డి.ధనుంజయరావు, జి.సింహాచలం, జి.శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఓటరునూ కలవాలి




మాట్లాడుతున్న ఎమ్మెల్యే జోగారావు

• ఎమ్మెల్యే జోగారావు

బలిజిపేట: బూత్ స్థాయిలో ప్రతి ఓటరునూ కలిసి పార్టీ అందించిన సంక్షేమం, అభివృద్ధిని తెలియజేయాలని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయం వద్ద బూత్ స్థాయి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో బూత్‌స్థాయి కమిటీలే కీలకమన్నారు. కమిటీ సభ్యులు చురుగ్గా వ్యవహరించి, ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పి.మురళీకృష్ణ, ఎంపీపీ నాగమణి, జెడ్పీటీసీ సభ్యుడు ఎ.రవికుమార్, మండల ఉపాధ్యక్షుడు వి.సాయిరాం, జేఏసీ మండల కన్వీనర్ శ్రీరాముల నాయుడు, వైఎస్సార్‌సీపీ మండల శాఖ మహిళా సంఘ అధ్యక్షురాలు దుర్గేశ్వరి, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు, బూత్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రహదారుల సమస్యకు పరిష్కారం



రేపటివలస బీటీరోడ్డు



అంటిపేట-వెన్నెలబుచ్చింపేట బీటీ రోడ్డు పనులు

సీతానగరం: మండలంలోని దశాబ్దాల కాలంగా ఉన్న రహదారి సమస్యలు పరిష్కారం కావడంతో రేపటివలస, వెన్నెల బుచ్చింపేట, వెంకటాపురం గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఆయా గ్రామాలకు సరైన రహదారులు లేకపోవడంతో రాకపోలకు ప్రజలు ఏళ్ల తరబడి ఇబ్బంది పడ్డారు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బందులను ఎమ్మెల్యే అలజంగి జోగారావు దృష్టికి తీసుకెళ్లగా.. ఆయన సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా అంటిపేట జంక్షన్ నుంచి వెన్నెలబుచ్చింపేట వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ 1.45 కోట్లు మంజూరు చేయించారు. అలాగే పులిగుమ్మి నుంచి రేపటివలస వరకు రూ 1.10 కోట్లతో బీటీ రోడ్డు వేశారు. గ్రామాలకు రహదారుల సౌకర్యం కల్పించడంతో తామరఖండి ఎంపీటీసీ సభ్యురాలు గౌరీశ్వరి, పీఏసీఎస్ చైర్మన్ ఎం. మన్మథరావు, అంటిపేట సర్పంచ్, మాజీ సర్పంచ్‌లు జి. తిరుపతిరావు, ఎస్. మహేశ్వరరావు, డీసీసీబీ డైరెక్టర్ డాక్టర్ కృష్ణంనాయుడు, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

నాడు అధ్వానం.. నేడు అద్భుతం



అధ్వానంగా ఉన్న దబ్బమానుగూడ గిరిజన గ్రామ రహదారి

కురుపాం మండలంలోని నీలకంఠాపురం పంచాయతీ దబ్బమానుగూడ గిరిజన గ్రామ రహదారి ఒకప్పుడు టీడీపీ పాలనలో మట్టి రోడ్డుతో అధ్వానంగా ఉండేది. ఈ మార్గంలో ప్రయాణించే వారు తీవ్ర ఇబ్బందులు పడేవారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక సర్పంచ్ అడ్డాకుల మన్మథరావు రహదారి కష్టాలను ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఆమె ఉపాధి హామీ నిధులు రూ.50లక్షలు మంజూరు చేయించారు. ఈ నిధులతో దండుసూర గ్రామం నుంచి దబ్బమానుగూడ గ్రామానికి బీటీ రహదారిని వేశారు. దీంతో ఈ ప్రాంత గిరిజన గ్రామాల రహదారి కష్టాలు తీరాయి. – కురుపాం



రూ.50 లక్షలతో వేసిన దండుసూర నుంచి దబ్బమానుగూడ రహదారి